


www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

మంగళవారం | 20 | జనవరి | 2026 | పేజీలు: 08


## ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



మహబూబ్ నగర్,అక్షిత ప్రతినిధి: ప్రజావాణి లో ప్రజల నుండి అందిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ మీటింగ్ హాల్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ..మిగతా 2లో







# మహిళల ఆర్థిక పరిపుష్టికి కృషి

### స్వయం శక్తితో ఎదిగేందుకు ఊతం

### కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే ధ్యేయం

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



నల్గొండ టౌన్, అక్షిత న్యూస్ : మహిళలు స్వయం శక్తితో పైకి ఎదిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక రకాల కార్యక్రమాలు అమలు చేస్తున్నదని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా ..మిగతా 2లో

## పల్లెల ప్రగతికి సర్పంచ్‌లు కీలకం

### అభివృద్ధికి సర్పంచ్ లు బాధ్యతాయుతంగా పనిచేయాలి

### గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలి

### జిల్లా కలెక్టర్ హనుమంతరావు



పోచంపల్లి/ అక్షిత న్యూస్: గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్ ల పాత్ర కీలకమని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు.సోమవారం పోచంపల్లి మండలం జలాల్ పూర్ లోని స్వామి రామానంద తీర్థ ఇన్స్టిట్యూట్ లో కొత్తగా ఎన్నికైన సర్పంచ్ లకి గ్రామ పంచాయతీ పాలన, విధులు,అభివృద్ధి కి సంబందించిన శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ హనుమంత రావు, స్వామి రామానంద తీర్థ రూరల్ ఇన్స్టిట్యూట్ చైర్మన్ ..మిగతా 2లో

## నడకతో తిరుమలకు!

### "చంద్రన్న"కై సంకల్పం.. "బండ్ల" పాదయాత్ర

### అభిమానుల నీరాజనాల మధ్య నిర్మాత బండ్ల గణేష్ సంకల్పయాత్ర

### హాజరైన సినీ నటుడు శివాజీ, విజయనగరం ఎంపీ అప్పలనాయుడు

### శుభాకాంక్షలు తెలిపిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### జన సమూహం మధ్య మొదలైన సంకల్ప పాదయాత్ర

6





www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY

## ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి



**మొదటి పేజీ తరువాయి...**

51 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తూ పరిష్కరించాలని వారు సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారుల సమన్వయ సమావేశంలో మాట్లాడుతూ సి. ఎం. కప్ క్రీడా పోటీలను షెడ్యూల్ ప్రకారం గ్రామ,మండల/ మున్సిపాలిటీ,నియోజకవర్గ,జిల్లా స్థాయిలో నిర్వహించేందుకు ఎం.పి.డి.ఓ.లు, ఎం.పి.ఓ.లు, పంచాయతీ కార్యదర్శులు, ఎం.ఈ.ఓ లు,హెడ్ మాస్టర్ లు సమన్వయంతో తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.ఈ నెల 17 నుండి 22 వరకు గ్రామ స్థాయిలో, తరవాత

28 నుండి 31 వరకు మండల/మున్సిపల్ స్థాయిలో, ఫిబ్రవరి 3 నుండి 5 వరకు నియోజకవర్గంలో ఫిబ్రవరి 9 నుండి 12 జిల్లా స్థాయిలో నిర్వహించాలని సూచించారు. గురుకుల పాఠశాలలు,వసతి గృహాలు జిల్లా అధికారులు తమకు కేటాయించిన వాటిని తనిఖీ లు పూర్తి చేసి విద్యా ఐ అప్ లో నమోదు చేయాలని సూచించారు.సమావేశంలో డిఆర్ డిఓ నర్సింహులు, ఆర్.డి.ఓ నవీన్, స్పెషల్ డిప్యూట్ కలెక్టర్ రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## వ్యక్తిత్వ హననానికి పాల్పడితే కఠిన చర్యలు

**సోషల్ మీడియాతో జీవితాలు నాశనం చేసుకోవద్దు**

**షాద్ నగర్ డిసిపి సి.శిరీష**



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి :** సోషల్ మీడియా ద్వారా వ్యక్తుల హననానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని షాద్ నగర్ డిసిపి సి.శిరీష అన్నారు సోమవారం ఆమె మాట్లాడుతూ డిజిపి బి.శివధర్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామీణ ప్రాంతాల నుండి మొదలుకొని రాష్ట్రవ్యాప్తంగా సోషల్ మీడియాలో వ్యక్తుల యొక్క వ్యక్తిత్వ హననానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.. నేటి యువత సెల్ ఫోన్ సోషల్ మీడియా భారిన పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని మొబైల్ ను మంచి కోసం మాత్రమే ఉపయోగించుకోవాలని యువత డ్రగ్స్, మద్యానికి, గంజాయికి దూరంగా ఉండాలని వాటిపై గట్టి నిఘా పెట్టి ఎక్కడికక్కడ తనిఖీలు చేసి చర్యలు తీసుకుంటున్నామన్నారు విద్యార్థులు చదువుకొని భవిష్యత్తులో తల్లిదండ్రులు కన్న కలలను నిజం చేయాలన్నారు వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలని ద్విచక్ర వాహనం నడిపేవారు హెల్మెట్ కార్లు నడిపేవారు సీట్ బెల్ట్ తప్పకుండా పెట్టుకుని జాగ్రత్తగా డ్రైవింగ్ చేసుకోవాలని సూచించారు ఎవరికి ఏ రకమైన ఇబ్బందుల్లో ఉన్న డయల్ 100 కు కాల్ చేయాలని ప్రజలకు దగ్గరగా పోలీసులు ఉంటారని అన్నారు.

# మహిళల ఆర్థిక పరిపుష్టికి కృషి

**మొదటి పేజీ తరువాయి...**

తీర్చిదిద్దడమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు.సోమవారం ఆయన నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయావరణలో ఉన్న ఉదయాదిత్య భవన్లో నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు 11.38 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు చెక్కులను అందజేశారు. అంతేకాక ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళలను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రవేశపెట్టిందని, ఇప్పటివరకు 265 కోట్ల మంది ఉచిత బస్సుల్లో ప్రయాణం చేసినట్లు చెప్పారు. సమాజంలో పేద వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వడంతో పాటు, సన్న బియ్యం ఇస్తున్నామని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు ఇస్తున్నామని తెలిపారు. నల్గొండ సమీపంలోని ఎస్ఎల్బీసీ వద్ద 5 కోట్ల రూపాయలతో రెండు ఎకరాల విస్తీర్ణంలో మహిళ సంఘాల ఆధ్వర్యంలో పెట్రోల్ పంప్ ఏర్పాటు చేశామని, రెండు నెలల్లో ఇది పూర్తవుతుందన్నారు. ప్రతి నియోజకవర్గంలో మహిళలతో పెట్రోల్ పంపు ఏర్పాటు చేస్తుండగా, ప్రభుత్వమే స్థలం ,రుణాలు మంజూరు చేసి రైస్ మిల్లులు ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నట్లు చెప్పారు. వచ్చే సంవత్సరంలోపు ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇన్నలు ఇస్తామని, ఇంకా ఎవరైనా స్థలం కలిగి ఉంటే తక్షణమే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. పిల్లలను బాగా చదివించుకోవాలని,చిన్న వయసులో పెళ్లిళ్లు



చేయవద్దని, ఎవరైనా ఆర్థిక స్తోమత లేక పెద్ద పెద్ద చదువులు చదివించలేకపోతే తనను సంప్రదిస్తే సహకారం అందిస్తానని తెలిపారు. ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా బొట్టుగూడా పాఠశాలను 13 కోట్ల రూపాయలతో ప్రైవేట్ పాఠశాలలకు మించి అన్ని హంగులతో తీర్చిదిద్దుతున్నామని, త్వరలోనే ప్రారంభోత్సవం చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఐటిపాములలో 50 లక్షల రూపాయలు వెచ్చించి 50 మంది మహిళలకు సోలార్ ప్యానల్ ఏర్పాటు చేయించామని, దాని ద్వారా వారు ఆదాయం పొందుతున్నారని తెలిపారు. మహిళలను కోటీశ్వరులను చేసే వరకు వారి వెంటే ఉంటామని మంత్రి వెల్లడించారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సుతో పాటు ,వారి అభ్యున్నతికి కుటుంబాల తోడ్పాటుకు అనేక కార్యక్రమాల అమలు చేస్తున్నదని తెలిపారు. ఆర్థికంగా వారు నిలదొక్కునేందుకు వడ్డీ లేని రుణాలను ఇస్తున్నదని, ఇది మంచి అవకాశం అని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 2023- 2024 -25 ఆర్థిక సంవత్సరంలో 2872 స్వయం సహాయక సంఘాల మహిళలకు 11.38 కోట్ల రూపాయలు చెక్కులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. నల్గొండ పట్టణంలో సుమారు 5 కోట్ల రూపాయలను స్వయం సహాయక మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు చెల్లిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. నాలుగు మున్సిపాలిటీలలో ఇందిరమ్మ చీరల పంపిణీ సైతం చేపట్టడం జరిగిందని, సోమ, మంగళవారం వరకు వీటిని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అలాగే స్వయం సహాయక మహిళా సంఘాలకు లక్ష్యాన్ని మించి 165 శాతం బ్యాంక్ రుణాలు అందించడం జరిగిందని ఆయన వెల్లడించారు.

ఇందిరా మహిళా చీరల పంపిణీలో భాగంగా నల్గొండ పట్టణంలో 20 వేల చీరలు పంపిణీ చేయనున్నారు. స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్, ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి మాట్లాడారు. కాగా పట్టణ స్థాయి స్లం ఫెడరేషన్ అధ్యక్షురాలు జయమ్మ, లావణ్యలు మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, డిఆర్డిఓ. శేఖర్ రెడ్డి ,మెప్మా పీడీ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూపూడి రమేష్ ,మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్, గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల ప్రగతికి సర్పంచ్‌లు కీలకం

**మొదటి పేజీ తరువాయి...**

కిషోర్ రెడ్డి, డైరెక్టర్ విహారి, జడ్పీ సి ఈ ఓ శోభా రాణి, జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి, యమ్. ఆర్. ఓ శ్రీనివాస్ రెడ్డి తో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలలో అన్ని రకాలుగా అభివృద్ధి జరగాలి అంటే సర్పంచ్ లు బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు.సర్పంచ్ లు బాగా పని చేస్తేనే వారి గ్రామాలకు మంచి పేరు వస్తుందన్నారు.పంచాయతీ రాజ్ చట్టంలో సర్పంచ్ లకు పొందు పరిచిన అధికారాలు, విధులు తదితర అంశాల ను శిక్షణలో భాగంగా క్షుణ్ణంగా అవగాహన చేసుకోవాలన్నారు. గ్రామాల్లో శానిటేషన్ నిర్వహణ, త్రాగు నీటి ఎద్దడి లేకుండా చూడడం లాంటి ప్రధాన అంశాల్లో సర్పంచ్ లు చురుకుగా పని చేయాల్సిన అవసరం ఉంటుందన్నారు.

ప్రతీ గ్రామం శుభ్రం గా ఉంచాలన్నారు.పంచాయతీ రాజ్ చట్టంలోని గ్రామ పాలన విధులు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ



పథకాల అమలు, ఆర్థిక నిర్వహణ, గ్రామాభివృద్ధి పథకాలు, ఆదర్శ గ్రామపంచాయతీల నిర్మాణం తదితర అంశాలపై సర్పంచ్‌ల బాధ్యతలపై అవగాహన కల్పించడం జరుగుతుందని,పంచాయతీ రాజ్ చట్టంలోని ప్రతీ అంశాన్ని సర్పంచ్ లు అవగాహన కలిగి ఉండాలన్నారు. కమ్యూనికేషన్ స్కిల్స్, నాయకత్వ లక్షణాలు, మోరల్ స్కిల్స్, తదితర అంశాలపైన కూడా సర్పంచ్ లకు అవగాహన ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో యం పి డి ఓ లు, డివిజనల్ పంచాయతీ అధికారులు, యం పి ఓ లు, నూతన సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# మెరుగైన పాలన అందించాలి

### సర్పంచ్ లకు శిక్షణ

### కలెక్టర్ బి. చంద్రశేఖర్





**నల్గొండ, అక్షిత ప్రతినిధి :** నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులు ప్రజలకు మెరుగైన పాలన అందించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కోరారు. ఇటీవల నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికలలో కొత్తగా ఎన్నికైన గ్రామపంచాయతీ సర్పంచ్ లకు ఉద్దేశించి సోమవారం నుండి ఫిబ్రవరి 28 వరకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాల్లో భాగంగా మొదటి విడత శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం అయన నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని టీటీడీసీలో జ్యోతి వెలిగించి ప్రారంభించారు. మొదటి విడత శిక్షణను నల్గొండ, నకిరేకల్ నియోజకవర్గాలలోని మండలాలు, అలాగే తుంగతుర్తి నియోజకవర్గం లోని శాలిగౌరారం మండల సర్పంచ్ లకు 5 రోజులపాటు ఇవ్వనున్నారు. ముందుగా జిల్లా కలెక్టర్ నూతన సర్పంచులకు శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి ప్రజలు సర్పంచులకు కల్పించిన ఒక గొప్ప అవకాశం అని అన్నారు. మహాత్మా గాంధీ చెప్పినట్లు గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. గ్రామాలలో ప్రజా సమస్యలు తీర్చడంలో,ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో సర్పంచులది కీలకపాత్ర అని అన్నారు. చట్టపరంగా సర్పంచుల హక్కులు, బాధ్యతలు, వివిధ ప్రభుత్వ పథకాల వివరాలు సమగ్రంగా తెలుసుకొని ప్రజలకు సుపరిపాలన అందించాలని నూతన సర్పంచ్ లతో కోరారు. 5 రోజుల శిక్షణా కార్యక్రమంలో అన్ని విషయాలను క్షుణ్ణంగా చర్చించడం జరుగుతుందన్నారు. సర్పంచులు మంచి నడవడికతో ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ వారికి దక్కిన పదవి కాలాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ,ఆర్ డి ఓ అశోక్ రెడ్డి మాట్లాడారు. డిప్యూటీ కమిషనర్ కె. అనిల్ కుమార్, హైదరాబాద్ ట్రైనింగ్ సెంటర్ హెడ్ డి. రాఘవేంద్రరావు, డిపిఓ శంకర్ నాయక్, జెడ్పి సీఈవో శ్రీనివాసరావు, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, విశ్రాంత ఐ ఏ ఎస్ అధికారి చోల్లేటి ప్రభాకర్, తదితరులు ఉన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులతో కలిసి..

### చీపురు పట్టి ..శుభ్రం చేసి..

### స్ఫూర్తినిచ్చిన గ్రామ వార్డు మెంబెర్ ముత్యాల కిషన్



**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** పరిశుభ్రత తోనే ఆరోగ్యంగా ఉండగలమని నీర్నెముల గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలని నీర్నెముల గ్రామ 6వ వార్డు మెంబెర్ ముత్యాల కిషన్ అన్నారు. సోమవారం 6వ వార్డు లో పారిశుధ్య కార్మికులతో కలసి చీపురు పట్టి పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు.ఈ సందర్భంగా వార్డు సభ్యులు ముత్యాల కిషన్ మాట్లాడుతూ మన ఇంటితో పాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచడం మనందరి బాధ్యత అని వార్డు మెంబెర్ సూచించారు.. చెత్తను కాలువల్లోను, రోడ్ల పక్కన వేయకుండా పారిశుధ్య కార్మికులు ఇంటివద్దకు వచ్చినప్పుడే చెత్తను అందించాలన్నారు. పరిసరాలు శుభ్రంగా ఉంచడం వల్ల పర్యావరణ పరిరక్షణ, వ్యాధుల నివారణకు దోహదపడుతుందని అయన తెలిపారు. తడి, పొడి చెత్త వేరు వేరుగా వేసుకోవాలని వార్డు సభ్యులకు అవగాహన కల్పించాలరు. అక్కడే ఉన్నపారిశుధ్య కార్మికులతో వారు మాట్లాడుతూ పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించే సమయంలో ఖచ్చితంగా గ్లౌస్ లు, మాస్క్ లు ధరించాలని వారు సూచించారు. పారిశుధ్య కార్మికులకు ఖచ్చితంగా ఆరోగ్య పరీక్షలు ప్రతి నెల చెపించుకొని పారిశుధ్య కార్మికులు పోషకాహారాన్ని తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని వారు పారిశుధ్య కార్మికులకి సూచించారు.6వ వార్డును పారిశుధ్య కార్మికులతో కలిసి శుభ్రం చేయడంతో గ్రామస్తులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ వార్డు సభ్యులు ముత్యాల కిషన్ ను అభినందించారు.

# జాతీయ స్థాయి క్రీడలకు పులిగిల్ల విద్యార్థి ఎంపిక

### అభినందించిన ఉపాధ్యాయులు



**వలిగొండ/అక్షిత న్యూస్:** తెలంగాణ షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 18న వికారాబాద్ జిల్లాలోని తాండూరు లో జరిగిన 5వ సౌత్ జోన్ ఇంటర్ డిస్ట్రిక్ట్ షూటింగ్ బాల్ ఛాంపియన్షిప్ లో యాదాద్రి భువనగిరి జిల్లా తరుపున జడ్.పి.హెచ్.ఎస్ పులిగిల్ల విద్యార్థి వరికుప్పల ఉదయ్ చరణ్ ఉత్తమ ప్రతిభని కనబర్చి జాతీయ స్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు ఎంపికయ్యాడు. అదేవిధంగా ఫిబ్రవరి 7,8 తేదీలలో ఆంధ్రప్రదేశ్ లోని చిత్తూరు జిల్లా తిరుపతి లో జరగబోయే జాతీయ స్థాయి షూటింగ్ బాల్ క్రీడోత్సవాలలో తెలంగాణ రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. మాధవి , ఏ ఏ పి సి ఛైర్మెన్ అమృతమ్మ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో పాల్గొని మంచి క్రీడా నైపుణ్యంతో పాఠశాలతో పాటు జిల్లాకు మంచి గుర్తింపు తీసుకురావాలని, భవిష్యత్ లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అభినందించారు.



పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు డా,మహేష్ బోనాల ని ప్రత్యేకంగా అభినందించనైనది..ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం,షూటింగ్ బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మోత్కూర్ యాదయ్య తదితరులు అభినందించారు.

# హార్ట్ పెయిన్ తో బాధపడుతున్న సాంస్కృతిక సారధికి హార్దిక సహాయం చేసిన మాజీ ఎమ్మెల్యే



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిది:**

గుండెనొప్పితో సూర్యాపేట హాస్పటల్లో వైద్యం చేయించుకుంటున్న విషయం తెలియజేయగానే సంస్కృతిక సారధి కళాకారుడు పల్లెల రాముకు వైద్య ఖర్చులకు తిరుమలగిరి లో తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాధరి కిషోర్ కుమార్ 10,000 పదివేల రూపాయల ఆర్థిక సహాయం చేసినరు. నా ఆరోగ్య పరిస్థితి బాగాలేదని తెలియజేయగానే ఆర్థిక సహాయం చేసిన మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కి పల్లెల రాము కృతజ్ఞతలు తెలియపారు.

# ఆర్టీసీ బస్సులో నుండి కింద పడి చేయి విరిగిన మహిళ

### బస్సు పోలీస్ స్టేషన్‌కు...సంధ్య ఆసుపత్రికి





**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి :** ఆర్టీసీ బస్సులో నుండి కింద పడడంతో మహిళకు తీవ్ర గాయాలయ్యాయి.ఈఘటన కేశంపేట మండల కేంద్రంలోని కాకునూరు చౌరస్తాలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన కథనం ప్రకారం మహేశ్వరం మండలం మురళినగర్ కు చెందిన సంధ్య తన ఇద్దరు కూతుళ్ళతో కలిసి కేశంపేట మండల కేంద్రానికి చేరుకుంది.అక్కడినుండి షాద్ నగర్ కు వెళ్లేందుకు ఆర్టీసీ బస్సులో ఎక్కింది.తన ఇద్దరు కూతుళ్లు బస్సులో ఎక్కకపోవడంతో తన పిల్లల కోసం బస్సును ఆపమని కండక్టర్,డ్రైవర్ ను కోరింది.సంధ్య ఎంత చెప్పినా బస్సును ఆపకుండా తీసుకువెళ్లారు.అంతేకాక బొద్రాయి నుండి బయలుదేరిన బస్సును కాకునూరు (వైయస్సార్ ) చౌరస్తాలో కూడా ఆపకుండా బస్సు అలాగే వెళుతుండడంతో తల్లి ప్రేమ పిల్లలపై వెతుకులాడింది.ఈనేపథ్యంలోనే తన పిల్లల కోసం కదులుతున్న బస్సులో నుండి సంధ్య కిందికి దిగబోయింది. అంతలోనే అదుపుతప్పి కింద పడటంతో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. ఆమెకు ఒక చేతు విరిగిపోయినట్లు సమాచారం. తల్లి బస్సులో నుండి కిందపడి గాయాల పాలు కావడంతో ఆమె ఇద్దరు పిల్లలు కన్నీరు మున్నీరయ్యారు.పిల్లల రోదనను చూసి అక్కడ ఉన్న ప్రయాణికులంతా కంటతడి పెట్టుకున్నారు. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న స్థానిక పోలీసులు బస్సును అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ వద్దకు తరలించారు.సంధ్యను చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్ లో షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఇట్టి విషయంపై బాధితురాలి కుటుంబ సభ్యులు వచ్చాక పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్టు సమాచారం.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక
మంగళవారం | 20| జనవరి | 2026

# పుర పోరుకు సమిష్టి కృషి

## కలెక్టర్ బి. చంద్రశేఖర్



**నల్గొండ టౌన్, అక్షిత న్యూస్ :** రానున్న మున్సిపల్ ఎన్నికలను సజావుగా నిర్వహించేలా ఆర్వోలు, ఏఆర్వోలు సహకరించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కోరారు.

సోమవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు నియమించబడిన ఆర్వోలు, ఏఆర్ఓ లకు ఉద్దేశించి ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ఎన్నికలకు నియమించబడిన ప్రతి ఒక్కరు విధులు నిర్వహించాలని అన్నారు. ఎన్నికల నియమ, నిబంధనల ప్రకారం హ్యాండ్ బుక్ ఆధారంతో ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా చదువుకొని తప్పులు లేకుండా సక్రమంగా విధులు నిర్వహించాలని చెప్పారు.ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన వెంటనే నామినేషన్ల స్వీకరణ నుండి పోలింగ్,కౌంటింగ్ పూర్తి అయ్యే వరకు అన్ని అంశాల పట్ల ముందే



సంసిద్ధం కావాలని ఇందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేసుకోవాలని చెప్పారు.ఎట్టి పరిస్థితులలో రీకౌంటింగ్ అన్నది లేకుండా జాగ్రత్తగా ఎన్నికలను నిర్వహించాలని, నామినేషన్ల మొదలుకొని ఇతర వివరాలన్నింటినీ ఎప్పటికప్పుడు టీపోల్ లో అప్లోడ్ చేయాలని, అందుకు సంబంధించిన సామాగ్రి నంతటిని సిద్ధం చేసుకోవాలని అన్నారు. బ్యాలెట్ పేపర్లను జాగ్రత్తగా పరిశీలించాలని,ఎలాంటి పొరపాట్లు జరగకుండా బ్యాలెట్ పేపర్ ముద్రణ, గుర్తుల కేటాయింపు వంటి వాటిని పాటించాలని తెలిపారు. నామినేషన్ల సమయంలో నామినేషన్ ఫామ్ లతో పాటు, ఓటర్ జాబితా, అభ్యర్థికి సంబంధించిన క్రిమినల్ కేసులు, చెక్ లిస్ట్, డిపాజిట్ వంటి వాటాన్నిటిని సిద్ధం చేసుకోవాలని చెప్పారు. నామినేషన్ల సందర్భంగా అభ్యర్థుల డిపాజిట్, ఖర్చుల పరిమితి తదితర వివరాలన్నింటినీ ఆయన ప్రశ్న, జవాబుల ద్వారా ఆర్ఓలు ఏ ఆర్ ఓ ల ద్వారా రాబట్టారు.

రెవెన్యూ అదనపు కలెక్టర్ మున్సిపల్ ఎన్నికల నోడల్ అధికారి జె. శ్రీనివాస్, గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, తదితరులు ఉన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలలో అంబేద్కర్ చిత్రపటం పెట్టాలి

### అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) భాస్కరరావుకు వినతి పత్రం



**వలిగొండ/ అక్షిత న్యూస్:** ఈ నెల 26న జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకలో రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటం పెట్టాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పెరుమాండ్ల యాదగిరి, వలిగొండ మండల అధ్యక్షులు కూచిమల్ల నాగేష్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) భాస్కరరావు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామం నుండి జిల్లా వరకు గవర్నమెంట్ ఆఫీసులలో, ప్రైవేట్ ఆఫీసులలో, వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో జనవరి 26న జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకలలో అంబేద్కర్ చిత్రపటం ఉండేలా సూచించాలని అడిషనల్ కలెక్టర్ ను వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కాశమల్ల శేఖర్, సహాయ కార్యదర్శి కట్ట సురేష్, సంస్కృతిక కార్యదర్శి కూచిమల్ల కుమార్, వెలువర్తి గ్రామ అధ్యక్షులు కూచిమల్ల నాగేంద్ర ప్రసాద్, సీనియర్ నాయకులు వలమల్ల రత్నయ్య, జక్క స్వామి, మద్దెల వెంకటేశం, బెల్లపు కృష్ణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలగిరి సాగర్ మండలంలో సీఎం కప్ సమావేశం



**తిరుమలగిరి (సాగర్), అక్షిత న్యూస్:-** మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం సీఎం కప్ మండల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ బిక్షంరాజు, ఎంఈఓ కొనమంచిలి శ్రీనివాస్, మండల ఫిజికల్ డైరెక్టర్ సత్యనారాయణ,రిటైర్డ్ పిఈటి పసుపులేటి నర్సింహారావు పాల్గొన్నారు. ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం గురించి వివరిస్తూ గ్రామ స్థాయిలో నిర్వహించే క్రీడలు అథ్లెటిక్స్ ,కబడ్డీ,వాలీబాల్, ఫుట్బాల్, కోకో,యోగ ఈ క్రీడలల్లో పాల్గొనే క్రీడాకారులు ఈ నెల 21వ తేదీలోపు ఆన్లైన్ లో నమోదు చేయించుకోవాలని అన్నారు. పూర్తి వివరాలకు మండల ఫిజికల్ డైరెక్టర్ సత్యనారాయణ, రిటైర్డ్ పిఈటీ జ్వాలా నర్సింహారావు ఫోన్ నెంబర్లు 9949451106, 6303232480 సంప్రదించాలని కోరారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఎంపీటీసీ

నడిగూడెం, అక్షిత న్యూస్:

మండలం లోని రత్నవరం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ జొన్నలగడ్డ వీరగోవిందు తో పాటు సీనియర్ నాయకుడు గోగుల లక్ష్మయ్య బిఆర్ఎస్ పార్టీ ని వీడి సోమవారం కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కి ఆకర్షితులై ప్రతిపక్ష పార్టీ లను వీడి పలు పార్టీ ల నాయకులు కాంగ్రెస్ పార్టీ లో చేరుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమం లో రత్నవరం గ్రామ మాజీ సర్పంచులు పసుపులేటి వినివర్ధన్ రామిని విజయవర్ధన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సోమగాని రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

18

## టీటీడీపీ రాష్ట్ర కార్యదర్శి జెలమోని రవీందర్ కాంగ్రెస్ లో చేరిక





**రంగా రెడ్డి అక్షిత ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో జెలమోని రవీందర్ తో పాటు మరో 150 మంది నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై, పార్టీలో చేరినట్లు ఇబ్రహీంపట్నం మున్సిపల్ పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తామని తెలిపారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రెండు వందల కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయని, రాష్ట్రంలోని ఆదర్శ నియోజవర్గంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం, సీఎం రిలీఫ్ ఫండ్స్ అనేక కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తాయని, సర్వే ఆధారంగా అభ్యర్థులను నిర్ణయిస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో భాగంగా మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గుర్నాథ్ రెడ్డి, మాజీ జడ్పిటిసి భూపతి గల్ల మహిపాల్, రాష్ట్ర నాయకులు ఈసీ చంద్రశేఖర్ గౌడ్, ముత్యాల రాజశేఖర్, ప్రశాంత్, మున్సిపల్ అధ్యక్షులు ఆకుల ఆనంద్ కుమార్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ జెర్కొని బాలరాజ్, భర్తకి జగన్, నీళ్ల భాను గౌడ్, ఈగల రాములు, ఇందిరాల రమేష్, బర్ల జగదీశ్వర్, ఆముదాల యాదగిరి, మైనార్టీ నాయకులు ఫిరోజ్, గౌస్, మునీర్, అశుభై, మహ్మద్ ఇమ్రాన్, అయ్యాన్ పటేల్,తోపాటు పార్టీలో చేరిన నాయకులు కార్యకర్తలు జెలమోని మాధవి, ముఖేష్, జయమ్మ, క్రాంతి, ఎండి జుబేదా, ఎండి సుమేవ, శాయిదా, జరీనా, అనీఫా,, ఫిరోజా, అనీష్, షబానా, సమీనా, శంశీనా, గౌతమి తదితరులు పాల్గొన్నారు.

## ఖబడ్దార్ ఎబిన్ రాధాకృష్ణ

### మచ్చలేని రాజకీయ నాయకులు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

### దళిత సామాజిక వర్గానికి చెందిన భట్టి విక్రమార్క పై కావాలని దుష్ప్రచారం చేస్తున్నారు

### తీవ్రంగా ఖండించిన కల్లూరు,వేంసూరు కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు





**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పై తప్పుడు కథనాలు ప్రసారం చేసిన ఎబిఎన్ ఆంధ్రజ్యోతి ఎండీ రాధాకృష్ణ పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు కల్లూరు,వేంసూరు కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శీలం బ్రహ్మ రెడ్డి,గాదె ప్రసాద్. ఎబిఎన్ ఆంధ్రజ్యోతి ఎండీ రాధాకృష్ణ తొలి పలుకులతో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పై మీకున్న అక్కసుతో లేనిపోని కథనాలు వండివార్చారు. ప్రజాపాలనతో రాష్ట్రంలో తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి తో కలిసి ప్రజలకు సుపరిపాలన అందిస్తూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టి పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటున్న నాయకులు భట్టి విక్రమార్క. దళిత సామాజిక వర్గానికి చెందిన భట్టి విక్రమార్క ఉన్నతమైన పదవిలో ఉండటం ఇష్టం లేకే మీ దొర అహంకారంతో బడుగు బలహీన వర్గాల నాయకుడు భట్టి విక్రమార్క పై కావాలని పని కట్టుకుని ఇష్టారాజ్యంగా నిరాధారమైన ఆరోపణలు చేస్తే ప్రజలు ఊరుకోబోరని భేషరతుగా రాధాకృష్ణ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం అని స్థానికంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో అన్నారు.

# స్వచ్ఛ మేడారానికి అందరం సహకరిద్దాం

## పర్యావరణ పరిరక్షణే ధ్యేయం



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** ప్రపంచ పర్యావరణ సంస్థను అభినందించిన ప్రజా ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి గత 14 సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా, స్వచ్ఛభారత్ నిర్మాణమే ఏకైక లక్ష్యంగా దేశవ్యాప్తంగా పనిచేస్తున్న 'ప్రపంచ పర్యావరణ సంస్థ' మరో బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఆదివాసీల పండుగైన మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతర-2026 (జనవరి 28 నుండి 31 వరకు)ను జాతీయస్థాయిలో గుర్తించేలా, ప్రపంచవ్యాప్త గుర్తింపు కోసం 22 భారతీయ భాషలలో రూపొందించిన 'స్వచ్ఛ మేడారం' పోస్టర్లను, క్లాత్ బ్యానర్లను ప్రజా ఐఏఎస్ అధికారి శ్రీ పరికిపండ్ల నరహరి చేతుల మీదుగా ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సిహెచ్. భద్ర, ప్రధాన కార్యదర్శి నిఖిల్ సాయి కోనేటి, కోశాధికారి ఎండి. రెజ్వాన్, స్కూల్స్ ప్రోగ్రాం డైరెక్టర్ డాక్టర్ ఏ. జోత్స్నారావు, జాతీయ కార్యదర్శి సిహెచ్. సాగర్, జాతీయ యువజన కార్యదర్శి సుమెర్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పరికిపండ్ల నరహరి మాట్లాడుతూ..."పర్యావరణ పరిరక్షణ కోసం ప్రపంచ పర్యావరణ సంస్థ చేస్తున్న కృషి అభినందనీయం. దేశంలో ఏ సంస్థ, ఏ వ్యక్తీ చేయలేని విధంగా గత 14 ఏళ్లుగా వీరు చేస్తున్న పర్యావరణ ఉద్యమం గొప్పది. దీనికి నా సంపూర్ణ మద్దతు ఉంటుంది. నేను ఇండోర్ జిల్లా కలెక్టర్‌గా పనిచేసినప్పుడు ప్రజా మద్దతుతోనే 'స్వచ్ఛ ఇండోర్' నగరానికి రూపకల్పన చేశాను. వరుసగా ఎనిమిది సార్లు దేశంలోనే అత్యుత్తమ స్వచ్ఛ నగరంగా ఇండోర్ నిలవడం, అనేక అంతర్జాతీయ పురస్కారాలు పొందడం మనందరికీ గర్వకారణం. ఆ స్ఫూర్తితోనే నేడు ప్రపంచ పర్యావరణ సంస్థ పనిచేస్తుండడం సంతోషకరం. దేశవ్యాప్తంగా కోట్లాదిమంది భక్తులు తరలివచ్చే మన మేడారం మహా జాతరను ప్లాస్టిక్ రహితంగా, కాలుష్య రహితంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత, సామాజిక బాధ్యతతో ఈ ప్రయత్నానికి సహకరించాలి" అని పిలుపునిచ్చారు.

కలయిక ఫౌండేషన్ చైర్మన్ చీరాల నారాయణ మాట్లాడుతూ..."ప్రస్తుతం ప్రపంచ మానవాళి ముందున్న అతిపెద్ద సమస్య పర్యావరణ కాలుష్యం. దీనిని నివారించేందుకు ప్రపంచ పర్యావరణ సంస్థ, స్వచ్ఛ ఇండోర్ రూపశిల్పి పరికిపండ్ల నరహరి స్ఫూర్తితో పనిచేయడం అభినందనీయం. స్వచ్ఛ మేడారం లక్ష్యంగా జరుగుతున్న ఈ మంచి కార్యక్రమంలో మనందరం భాగస్వాములవుదాం" అని విజ్ఞప్తి చేశారు.

ప్రపంచ పర్యావరణ సంస్థ అధ్యక్షులు డాక్టర్ సిహెచ్. భద్ర మాట్లాడుతూ..."మా సంస్థ 'ప్రకృతి ఉపాధ్యాయుడు - ప్రకృతి మా భవిష్యత్తు' అనే నినాదంతో ఇప్పటికే దేశవ్యాప్తంగా 2000కు పైగా పాఠశాలల్లో రోజుకు లక్షలాది మంది విద్యార్థులను పర్యావరణ హితంగా తీర్చిదిద్దుతోంది. గత 14 ఏళ్లుగా మేడారం జాతరలో దాతలు, పర్యావరణవేత్తల సహకారంతో 'సేవ్ మేడారం - క్లీన్ మేడారం' పేరుతో లక్షలాది జ్యూట్ బ్యాగులను పంపిణీ చేస్తున్నాం. ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలపై భక్తులకు అవగాహన కల్పిస్తున్నాం. మా కృషిని రాష్ట్ర మంత్రి సీతక్క ప్రత్యేకంగా అభినందించడం మాకు మరింత బలాన్నిచ్చింది. ఈసారి దేశం నలుమూలల నుండి వచ్చే భక్తుల కోసం 22 భాషల్లో అవగాహన బ్యానర్లు ఏర్పాటు చేస్తున్నాం" అని తెలిపారు.

ప్రధాన కార్యదర్శి నిఖిల్ సాయి కోనేటి మాట్లాడుతూ...విద్యార్థులు, యువత, మహిళలే కేంద్రంగా బడిని-గుడిని అనుసంధానిస్తూ ప్రపంచ పర్యావరణ సంస్థ పర్యావరణ పరిరక్షణ కోసం నిరంతరం పనిచేస్తోందని తెలిపారు.

సంస్థ జాతీయ యువజన కార్యదర్శి సుమెర్ మాట్లాడుతూ... "గత నాలుగు నెలలుగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వందలాది ర్యాలీలు నిర్వహించి, వేలాదిమంది విద్యార్థులతో మేడారం జాతరలో ప్లాస్టిక్ వాడబోమని ప్రతిజ్ఞ చేయించాం. జాతర సమయంలోనూ భారీ ప్రదర్శనలు నిర్వహించి, భక్తులను చైతన్యవంతులను చేస్తాం. మేడారంలోని జీవవైవిధ్యాన్ని, వనదేవతల సహజ అందాన్ని కాపాడడమే మా లక్ష్యం" అని పేర్కొన్నారు.

# తిమ్మారెడ్డిపల్లిలో నూతన పాలకవర్గ మొదటి గ్రామ సభ విజయవంతం

## గ్రామాభివృద్ధియే ఎజెండా సర్పంచ్ కొయ్యడ వెంకటేశం గౌడ్



**కొండపాక అక్షిత ప్రతినిధి:** కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ కొయ్యడ వెంకటేశం గౌడ్, గ్రామస్థాయి అధికారులతో కలిసి సోమవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామా భివృద్ధికై ఎల్లవేళలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అందులో భాగంగా గ్రామ సభలో సర్పంచ్ గ్రామస్థాయి అధికారులు, గ్రామ ప్రజల ద్వారా గ్రామంలో ఉన్నటువంటి పలు రకాల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అట్టి సమస్యలపై సర్పంచ్ సానుకూలంగా స్పందించి వెంటనే సత్వర పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రేమలత , పంచాయతీ సెక్రెటరీ మల్లారెడ్డి, జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు ప్రసన్నమని, ఉపాధ్యాయులు, వివిధ శాఖల గ్రామస్థాయి అధికారులు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# బిల్లులు రాలేదని పాఠశాల గేటుకి తాళం వేసిన మాజీ సర్పంచ్

## పాఠశాల బయట విద్యార్థులు పడిగాపులు

## జిల్లా విద్యాధికారి చొరవతో తాళం తీసిన మాజీ సర్పంచ్




**వలిగొండ/అక్షిత న్యూస్:** మన ఊరు-మన బడి' పథకం కింద పాఠశాలకు చేపట్టిన పనులకు సంబంధించిన బిల్లులు చెల్లించలేదని సంగెం గ్రామ మాజీ సర్పంచ్ సోమవారం పాఠశాల ప్రధాన గేటుకు తాళం వేయడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వలిగొండ మండలం సంగెం ప్రభుత్వ పాఠశాల నిర్మాణ పనులకు రూ.28 లక్షలు మంజూరయ్యాయి. ఇదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కీసర్ల రామ్ రెడ్డి పాఠశాల పనులు చేపట్టారు. వీటికి రూ 28 లక్షల రూపాయలకు బిల్లులు రికార్డు చేసి ఉన్నతాధికారులకు పంపారు. కానీ రూ.5 లక్షలు మంజూరయ్యాయని, మిగిలిన 23 లక్షలు డబ్బులు అందలేదని పేర్కొంటూ మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి పాఠశాల గేటుకు తాళం వేశారు. ఇప్పటికే పెట్టిన బిల్లు డబ్బులకు వడ్డీ కట్టలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానోపాధ్యాయులు ఈ విషయాన్ని జిల్లా విద్యాధికారికి తెలియజేయగా.. ఆయన రామిరెడ్డి తో మాట్లాడి త్వరలోనే బిల్లులు వస్తాయని తెలియజేయడంతో ఆయన పాఠశాల గేటుకు వేసిన తాళం తీశారు.

# తూటిపేట తండాను అభివృద్ధి చేయడమే లక్ష్యం..

## సర్పంచ్ మెగావత్ మన్ని,బాష్యా నాయక్



**తిరుమలగిరి(సాగర్),అక్షిత న్యూస్:** తూటిపేట తండా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని తూటిపేట తండా సర్పంచ్ మన్ని బాష్యా నాయక్ అన్నారు. సోమవారం మండలంలోని తూటి పేట తండా మరియు గాత్ తండా గ్రామాలలో రోడ్ల ఇరువైపులా ఉన్న కంప చెట్లను జెసిబి ద్వారా తొలగించే ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో మౌలిక సదుపాయాలతో పాటు డ్రైనేజీ పారిశుధ్యం అన్ని రకాల పనులను పూర్తి చేసి తండాలను పరిశుభ్రంగా ఉంచుతానని అన్నారు.ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి సహకారంతో తండాలను అభివృద్ధి చేయడానికి శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో వారి వెంట ఉప సర్పంచ్ మెగావత్ సీతారాం, మాజీ సర్పంచ్ రామ్ సింగ్ నాయక్ , వార్డ్ మెంబర్లు బుజ్జి, చందా, శ్రీరాములు,ముని నాయకులు కీమా, హరియా, మన్య, కపుర,శ్రీను, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ముక్కాముల బేబీ సరోజిని దశదిన ఖర్మ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..** శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ పరిధిలోని ముక్కాముల బేబీ సరోజిని ఇటీవల నిర్యాణం చెందారు. ఈ సందర్భంగా ఎస్ ఆర్ ఎస్టేట్ లో నిర్వహించిన పెద్దకర్మ కార్యక్రమానికిశేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ జగదీశ్వర్ గౌడ్ , బాలింగ్ యాదగిరి గౌడ్, మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు యలమంచి ఉదయ్ కిరణ్ ,వెంకటేశ్వరరావు, మహేందర్ ముదిరాజ్ , నాని, వంశీ, గోకినేపల్లి రమేష్, వినోద్, వినయ్ తదితరులు, అలాగే కుటుంబ సభ్యులు బాబ్జీ , వల్లభనేని సత్యనారాయణ , సుధీర్ బాబు కలిసి మియాపూర్ ఎస్ఆర్ ఎస్టేట్స్ ను సందర్శించి, పటానికి నివాళులు అర్పించారు.శోకతప్త కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ అండగా నిలిచారు. ఈ దుఃఖ సమయంలో కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యం, శాంతి, మనోబలాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు.ముక్కాముల బేబీ సరోజిని ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.


## రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన..

### పెయింటింగ్, వ్యాసరచన పోటీలు నిర్వహణ



**తిరుమలగిరి,అక్షిత ప్రతినిధి:** అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలలో భాగంగా ఈరోజు తిరుమలగిరి మండల పరిధి మోడల్ స్కూల్ నందు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది దీనిలో భాగంగా విద్యార్థులకు రోడ్డు భద్రతపై పెయింటింగ్ పోటీలు వ్యాసరచన పోటీలు నిర్వహించి వారికి రోడ్డు భద్రత పట్ల మరింత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై వెంకట్ రెడ్డి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి, సామాజిక అంశాల పట్ల అవగాహన కలిగి ఉండాలని కోరారు. రోడ్డు ప్రయాణ సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని తల్లిదండ్రులకు తెలపాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉన్నదని కోరారు. బహుమతులుగా తల్లిదండ్రులకు హెల్మెట్ అందించడం లాంటి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. వ్యసనాలకు దూరంగా ఉండి ఉన్నత స్థాయికి ఎదగాలని కష్టపడి చదువుకోవాలని కోరారు.

## తొలగిన చెత్తా చెదారం



**కొడిమ్యాల, అక్షిత న్యూస్ :** మండల కేంద్రంలోని చిలుక వాగు కాల్వలో గత కొన్ని నెలలుగా పేరుకుపోయిన చెత్తా చెదారం తొలగిపోయి శుభ్రంగా మారింది. నూతన సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి ఈ కాలువపై ప్రత్యేక చొరవ చూపి కాల్వను శుభ్రం చేయించడం జరిగింది. ప్రయాణ ప్రాంగణం వద్ద తొలగించిన కొంత చెత్త ప్రాంగణం ఆవరణలో వేయడంతో నిరుపయోగంగా ఉన్న బస్టాండ్ పరిస్థితి పుండుపై కారం చల్లినట్టుగా మరింత అగమ్యగోచరంగా మారింది.

# నడకతో తిరుమలకు!

### "చంద్రన్న" కై సంకల్పం.. "బండ్ల" పాదయాత్ర

### అభిమానుల నీరాజనాల మధ్య నిర్మాత బండ్ల గణేష్ సంకల్పయాత్ర

### హాజరైన సినీ నటుడు శివాజీ, విజయనగరం ఎంపీ అప్పలనాయుడు

### శుభాకాంక్షలు తెలిపిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### జన సమూహం మధ్య మొదలైన సంకల్ప పాదయాత్ర



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి :** చిన్ననాటి నుండి కష్టపడి ఈనాడు నిర్మాతగా ఖ్యాతి గడించిన సినీ నిర్మాత బండ్ల గణేష్ మొక్కుతీర్చుకోవడానికి నగర్ నుండి తిరుమల వరకు పాదయాత్ర ప్రారంభించారు. సోమవారం మొదట వెంకటేశ్వర దేవాలయంలో పూజలు నిర్వహించి ఆ తర్వాత పరమేశ్వర థియేటర్ నుండి పాదయాత్ర ప్రారంభించారు. గతంలో వైయస్ జగన్ ప్రభుత్వ హయాంలో చంద్రబాబును అరెస్టు చేసినప్పుడు విపరీతంగా చలించిన ఆయన చంద్రబాబు క్షేమంగా బయటికి వస్తే తన గడప నుంచి వెంకన్న గడప దాకా నడక దారిన వస్తానని ఆ ఏడుకొండలవాడికి మొక్కుకున్నాడు.. ఆ క్రమంలోనే సంకల్ప యాత్ర పేరిట పట్టణంలోని జానంపేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తన పరమేశ్వర థియేటర్ నుంచి పాదయాత్రను ప్రారంభించాడు. షాద్ నగర్ స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో పాటు సినీ నటుడు శివాజీ, విజయనగరం ఎంపీ అప్పలనాయుడు తదితరులు ఈ కార్యక్రమానికి హాజరై ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. భారీ ఎత్తున హాజరైన అభిమానుల మధ్య ఆయన పాదయాత్ర మొదలైంది.

**ఇది రాజకీయ యాత్ర కాదు.. బండ్ల గణేష్**

తాను మొదలుపెట్టిన పాదయాత్ర రాజకీయ యాత్ర ఏమాత్రం కాదని సినీ నిర్మాత, నటుడు బండ్ల గణేష్ స్పష్టతనిచ్చారు. షాదునగర్ నుండి ప్రారంభించిన సంకల్ప యాత్రలో భాగంగా ఆయన మాట్లాడుతూ తాను మొక్కుకున్న విధంగా తన గడప నుంచి ఆయన గడపకు పాదయాత్ర చేస్తున్నానని ఆయన వెల్లడించారు. ఒకరోజు తెల్లవారుజామున లేవగానే చంద్రబాబు నాయుడు అరెస్ట్ అన్న వార్త విని చలించిపోయానని, ఆయనను ఎప్పుడూ విడుదల చేస్తారని ఎదురు చూశానని ఆయన అన్నారు. 42 రోజులు గడుస్తున్న చంద్రబాబు నాయుడు బయటికి రాకపోవడం చూసి తాను చాలా భయపడ్డానని, ఆయన క్షేమంగా వస్తారా లేదా అని అనుమానించానని అన్నారు. ఈ క్రమంలోనే ఆయన అరెస్టును దారుణంగా పరిగణించి ఉద్యమం మొదలు పెట్టానని, రోజు ఢిల్లీకి వెళ్లి కూర్చునేవాడినని గుర్తు చేశారు. తన మిత్రుడు నటుడు శివాజీతో కూడా ఎప్పుడూ ఇదే అంశంపై చర్చించేవాడినని వెల్లడించారు. మనలాంటి వాళ్ళ ఎందరికో బతుకిచ్చిన చంద్రబాబును విడుదల చేసేదాకా పోరాటం ఆపకూడదని ఒక జట్టును తయారుచేసి పోరాటాన్ని మొదలుపెట్టామని అన్నారు. చంద్రబాబు బయటికి వచ్చేటప్పుడు ఎలా వస్తాడో నని భయపడ్డామని, కానీ జూలు విడిచిన సింహంలా, తెలుగువారి గర్వంలా, తెలుగువారి తేజంలా ఆయన బయటికి రావడం చూసి చాలా సంతోషపడ్డామని ఆయన అన్నారు. తాను సినీ నటుడిని కావాలన్న సంకల్పంతో వెళ్లినప్పుడు మొదటిసారిగా చిరంజీవిని చూశానని ప్రస్తుతం ఆయన సినిమా ఆడుతున్న సమయంలోనే ఈ యాత్ర చేయడం సంతోషంగా ఉందని అన్నారు. తన యాత్రకు సహకరిస్తూ తన వెన్నంటే నిలిచిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.. టీయుడబ్ల్యూజే నాయకులు పేపర్ శ్రీను, రమేష్,పనింద్ర, శివకుమార్, మల్లికార్జున్, ఫయాజ్, నరసింహ, సలీం, రజాక్, దర్శన్ గౌడ్ ,సమీ, మల్లేష్ రాజు, శ్రీహరి రాజు, శ్రీకృష్ణ జగన్ నాయక్, సాయి తదితరులు బండ్ల గణేష్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రాజు నాయక్, అష్రాఫ్ తదితరులు పాల్గొన్నారు



# టీజీ ప్రిన్సిపల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా పైళ్ల ప్రకాశ్ రెడ్డి ఎన్నిక

**వలిగొండ /అక్షిత న్యూస్:** తెలంగాణ గురుకుల ప్రిన్సిపల్స్ అసోసియేషన్ (టీజీపీఏ) సెంట్రల్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా వలిగొండ పట్టణానికి చెందిన పైళ్ల ప్రకాశ్ రెడ్డి ఎన్నికయ్యారు. గురుకుల విద్యా వ్యవస్థపై ఆయనకు ఉన్న లోతైన అవగాహన, గతంలో వివిధ స్థాయిల్లో అందించిన సేవలను గుర్తించి ఈ బాధ్యతాయుత పదవిని ఆయనకు అప్పగించినట్లు సంఘ నాయకులు తెలిపారు. ప్రిన్సిపల్స్ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రకాశ్ రెడ్డి నిరంతరం కృషి చేస్తారని పలువురు విద్యావేత్తలు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వలిగొండ గ్రామానికి చెందిన విద్యా అభిమానులు, మిత్రులు కాసుల వెంకన్న, పబ్బు వెంకటరమణ, గరిసె రవి, పాలకూర వెంకటేశం, గంగాధర్ దయాకర్, నూతనగంటి వెంకటేశం, బెలిదే శ్రీనివాస్ తదితరులు పైళ్ల ప్రకాశ్ రెడ్డిని కలిసి హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.



# కళాకారుల బిల్లుతో జీవితాల్లో వెలుగులు నింపిన ప్రజా ప్రభుత్వం

**ప్రజాపాలనకు ఇందిరమ్మ రాజ్యం నిదర్శనం**

**మాటలకే కాదు చేతలతో పనిచేసే కాంగ్రెస్ ప్రభుత్వం**

**గత పాలనలో నిర్లక్ష్యం నేటి పాలనలో ప్రాధాన్యం**

**సాంస్కృతిక సారథి ద్వారా ఉద్యోగ భద్రతకు బాట**

**33 జిల్లాల కళాకారుల స్వరం ఒక్కటయ్యే వేదిక**

**గాంధీభవన్ వేదికగా భారీ కృతజ్ఞత సభకు ఏర్పాట్లు**

**సూర్యాపేట టీపీసీసీ సాంస్కృతిక సేన జిల్లా అధ్యక్షులు ఎర్ర అనుదీప్ కుమార్**



**నాగారం అక్షిత న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో కళాకారుల బిల్లును ప్రవేశపెట్టడం చారిత్రాత్మక నిర్ణయమని, ఇది రాష్ట్ర కళాకారుల జీవితాల్లో కొత్త వెలుగులు నింపే కీలకమైలురాయిగా నిలుస్తుందని టీపీసీసీ సాంస్కృతిక సేన 33 జిల్లాల ఇంచార్జ్ మరియు టీపీసీసీ సాంస్కృతిక సేన సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఎర్ర అనుదీప్ కుమార్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఒక పత్రిక ప్రకటన విడుదల చేసి మాట్లాడుతూ అతి త్వరలో హైదరాబాద్ గాంధీ భవన్ వేదికగా టిపిసిసి సాంస్కృతిక సేన ఆధ్వర్యంలో 33 జిల్లాల అధ్యక్షుల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకత్వానికి కృతజ్ఞతగా భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఎర్ర అనుదీప్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన ఇందిరమరాజ్యం ప్రజా పాలనకు నిదర్శనమని, ఈ ప్రభుత్వం మాటలకే పరిమితం కాకుండా చేతలతో పనిచేస్తుందని తెలిపారు. కళాకారులు సమాజానికి గత పాలనలో నిర్లక్ష్యానికి గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కళాకారుల సమస్యలను ప్రాధాన్యతగా తీసుకొని వారి సంక్షేమానికి స్పష్టమైన విధానాలతో ముందుకు సాగుతోందని అన్నారు. గత ప్రభుత్వంలో అర్హతలు పక్కనపెట్టి కొందరికి మాత్రమే అవకాశాలు దక్కాయి. కానీ ఇందిరమ్మ రాజ్యంలో అలాంటి పరిస్థితులకు తావు లేదని అన్నారు. నిజంగా అర్హులైన ప్రతి కళాకారుడికి సాంస్కృతిక సారథి ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించడమే మా లక్ష్యం అని తెలిపారు. కళాకారుల కుటుంబాలకు భరోసా కల్పించే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని అన్నారు. కళలు , సంస్కృతి తెలంగాణ జీవనాడి అని వారిని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రజా ప్రభుత్వంపై ఉందని అన్నారు. కళాకారుల బిల్లు ద్వారా కళాకారులకు గౌరవప్రదమైన జీవితం, ఉపాధి భద్రత, సామాజిక గుర్తింపు లభించనుందని తెలిపారు. ఈ బిల్లుతో గ్రామీణ కళాకారుల నుంచి పట్టణ కళాకారుల వరకు అందరికీ సమాన అవకాశాలు దక్కుతాయని తెలిపారు. రాబోయే గాంధీ భవన్ సభ కళాకారుల ఐక్యతకు ప్రత్యేకగా నిలుస్తుందని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కళాకారుల స్వరం ఒక్కటిగా వినిపించే వేదికగా ఈ సభ మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు కళాకారుల పక్షాన నిలుస్తుందని, భవిష్యత్తులోనూ అదే బాటలో కొనసాగుతుందని స్పష్టం చేశారు. మొత్తంగా కళాకారుల బిల్లుతో తెలంగాణ సాంస్కృతి రంగానికి నూతన దిశ లభించిందని, కళాకారుల ఆత్మగౌరవాన్ని కాపాడే ప్రభుత్వంగా కాంగ్రెస్ పార్టీ నిలుస్తోందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా సాంస్కృతిక సేన అధ్యక్షులు కోడి భీం ప్రసాద్, మహబూబాబాద్ జిల్లా సాంస్కృతిక శాఖ అధ్యక్షులు పగిడి పాల వెంకటరావు, ఖమ్మం జిల్లా సాంస్కృతిక సేన అధ్యక్షులు పుల్లారావు, వికారాబాద్ జిల్లా సాంస్కృతిక సేన అధ్యక్షులు పిట్టల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్‌లో ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి వేడుకలు..

**పాల్గొన్న ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ , టీం సభ్యులు..**



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..** తెలుగు వారి గుండె చప్పుడు, విశ్వవిఖ్యాతనటసార్వభౌముడు, పద్మశ్రీ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా మియాపూర్ హైటెన్షన్ లైన్ రోడ్ లో ఉన్న నందమూరి తారక రామారావు విగ్రహానికి ప్రియతమ నాయకుడు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ తో పాటు హైదర్ నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్ రావు మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ మియాపూర్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు ల తో కలిసి పాల్గొన్న సీనియర్ నాయకులు ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్, లయన్ డి.ఎస్.ఆర్.కె ప్రసాద్ ఎన్టీఆర్ విగ్రహం కి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్, మియాపూర్ డివిజన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ టీమ్ సభ్యులు భాష, రవి, సురేందర్, రాంబాబు, మూర్తి, శేఖర్ నాయుడు, వెంకట్రావు, ఎం ఆర్ కె చౌదరి, దొప్పలపూడి వినోద్ చౌదరి, శ్రీను, శ్రీకాంత్, పెద్దబాబు, సుదులగుంట్ల ప్రసాద్, రాజేష్, తులసి, పవన్, బాలు, చిన్న, బొజ్జ రవికుమార్, సతీష్, సింహాచలం, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, నరేష్ (నాని), పవన్, అభిజిత్, రాము తదితరులు పాల్గొన్నారు.

# ఎర్నేని యువసేన సేవా కార్యక్రమాలు అభినందనీయం

**ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి**



**కోదాడ అక్షిత ప్రతినిధి:** కోదాడ పట్టణం లో ఎర్నేని యువసేన సేవా కార్యక్రమాలు అభినందనీయం అని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. సోమవారం కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎర్నేని యువసేన ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సరం క్యాలండర్ ను ఆవిష్కరించి మాట్లాడారు. కోదాడ నియోజక వర్గం లో సీనియర్ కాంగ్రెస్ నాయకునిగా, మాజీ సర్పంచ్ గా, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గా యువత అభిమానం పొంది యువత చే సామాజిక సేవా కార్యక్రమాలు.యువ సేన కేలండర్ తో పాటు నూతన సంవత్సరం లో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఏర్నేని బాబు కుసుమ, ఎర్నేని నిర్మల, రావెళ్ల కృష్ణారావు, మాజీ కౌన్సిలర్ కాజా, మైలర్ శెట్టి భాస్కర్, మునగాల కాంగ్రెస్ నాయకులు నల్లపాటి శ్రీను, మాజీ కౌన్సిలర్ కోటిరెడ్డి, లైటింగ్ ప్రసాద్ 21 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చామర్తి బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు..

# ప్రైవేట్ ఎలక్ట్రిషియన్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సామ కొండల రెడ్డి**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ప్రైవేట్ ఎలక్ట్రిషియన్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సామ కొండల రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిన్న నేలకొండపల్లి శ్రీకర్ గార్డెన్ ఫంక్షన్ హాలుల్లో మండల ప్రైవేట్ ఎలక్ట్రికల్ యూనియన్ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రైవేట్ ఎలక్ట్రిషన్లకు మండల కేంద్రంలో భవన నిర్మాణానికి 200 గజాల భూమిని ప్రభుత్వం కేటాయించాలని ప్రైవేట్ ఎలక్ట్రిషియన్లకు ఈఎస్ఐ సౌకర్యం వర్తింప చేయాలని కోరారు. ప్రైవేట్ ఎలక్ట్రిషియన్లకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇళ్ళు వంటి వాటిల్లో ప్రాధాన్యత కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా మండల కమిటీ నూతన అధ్యక్షుడు గా షేక్ నాగుల్ మీరా మండల ప్రధాన కార్యదర్శి అమరగాని వీరస్వామి ఉపాధ్యక్షుడుగా గంజికుంట్ల స్వామి కోశాధికారిగా దేవరపల్లి భూపతి రెడ్డిలు ప్రమాణస్వీకారం చేశారు.

ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్ ఫెడరేషన్ నేలకొండపల్లి నూతన మండల అధ్యక్షుడు నాగుల్ మీరా మాట్లాడుతూ సంఘం అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు సిహెచ్ బాలస్వామి యంఎ మజీద్ టి.శ్రావణ్ కుమార్ కామేపల్లి మండల అధ్యక్షులు సురేష్ తల్లాడ మండల అధ్యక్షులు నాగుల్ మీరా నేలకొండపల్లి మండల నాయకులు వీసం శ్రీనివాసరావు చిట్టా సైదారెడ్డి షేక్ మధార్ సాహెబ్ చేజెర్ల వెంకటేష్ చెరువుమాదరం దేవరాజు కళ్ళెం రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీ పాఠశాల అభివృద్ధికి రూ.లక్ష విరాళం

**బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి**



**తిరుమలగిరి(సాగర్),అక్షిత న్యూస్:** మండల కేంద్రములో ఉన్నటువంటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను అభివృద్ధి చేయడానికి గ్రామంలోని పెద్దలు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తుల సహకారంతో గ్రామంలోని యువత పాఠశాలను అభివృద్ధి చేయడానికి ఇటీవల పనులు ప్రారంభించారు. పాఠశాల అభివృద్ధిలో భాగంగా తిరుమలగిరి గ్రామ యువత బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డిని పాఠశాల అభివృద్ధికి సహకరించాలని కోరగా తక్షణమే స్పందించిన ఆయన లక్ష రూపాయల విరాళాన్ని యువతకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవెల్లి దిలీప్ కుమార్ రెడ్డి, అనుముల మండలం మాజీ వైస్ యంపిపి తిరుమలనాథ గుడి మాజీ చైర్మన్ బుర్రి రాంరెడ్డి,పిట్టల కృష్ణ, పసుపులేటి నరసింహా రావు,మహేశ్వరం రాంబాబు,మూగల మల్లయ్య, షేక్ అక్రమ్,బీరాల రామకృష్ణా రెడ్డి,వినయ్,చవ్వా నవీన్ రెడ్డి,చెన్నకేశవ రెడ్డి, పసుపులేటి నితిన్, మురళి,ముస్తాఫ,వల్లపు బ్రహ్మం,నారాయణ,చాంద్ బాషా, నరేష్,పిట్టల కృష్ణ మరియు తిరుమలగిరి సాగర్ గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు

# ఓటమిని జీర్ణించుకోలేక బీఆర్ఎస్‌పై దాడులు

**మాధవరం గ్రామంలో బీఆర్ఎస్ వార్డు మెంబర్ గడ్డివాము దగ్ధం**

**దగ్ధమైన గడ్డివామును పరిశీలించిన కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**





**అక్షిత న్యూస్ మునగాల:** మునగాల మండలం మాధవరం గ్రామంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో మూడవ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థిగా మున్నా లింగయ్య పోటీ చేసి ఘన విజయం సాధించడంతో పాటు, గ్రామ సర్పంచ్ స్థానం కూడా బీఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంది.ఇటీవల లింగయ్య తమ పశువుల కోసం సేకరించుకున్న గడ్డివామును ప్రత్యర్థులు రెండు రోజుల క్రితం పెట్రోల్ పోసి దగ్ధం చేసిన ఘటన చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించిన దగ్ధమైన గడ్డివామును కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పరిశీలించి, బాధిత కుటుంబాన్ని పరామర్శించారుఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూనియోజకవర్గనీలోని మెజార్టీ స్థానాల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపొందడంతో జీర్ణించుకోలేని ప్రత్యర్థులు అప్పటి నుంచి గ్రామాలలో పలు రకాల కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా

# సత్వరమే పరిష్కరించాలి



**స్థానిక సంస్థల(రెవెన్యూ) అదనపు కలెక్టర్ భాస్కర్ రావు**

**యాదాద్రి భువనగిరి అక్షిత న్యూస్:** సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ భాస్కర్ రావు వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 29 అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 20, పంచాయతీ శాఖ 3, గ్రామీణాభివృద్ధి శాఖ 2, ఎస్సీ వెల్ఫేర్,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్,మున్సిపాలిటీ, లేబర్ శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియజేశారు.

వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో డిఆర్ఓ జయమ్మ, ఆర్డీవో కృష్ణారెడ్డి, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఐద్వా జాతీయ మహాసభల సందర్భంగా ఈనెల 25 న హైదరాబాద్ లో నిర్వహిస్తున్న బహిరంగ సభకు మహిళలు వేలాదిగా తరలిరావాలి

**ఐద్వా మండల కార్యదర్శి కొండమడుగు నాగమణి పిలుపు**



**యాదాద్రి భువనగిరి అక్షిత న్యూస్:** ఈనెల 25 నుండి 28 వరకు హైదరాబాద్ నగరంలో జరుగనున్న అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) 14వ జాతీయ మహాసభల సందర్భంగా 25వ తేదీన నిర్వహించనున్న బహిరంగ సభలో మహిళలు వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని ఐద్వా మండల కార్యదర్శి కొండమడుగు నాగమణి పిలుపునిచ్చారు. సోమవారం భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో ఐద్వా ఆల్ ఇండియా మహాసభల సందర్భంగా ఈనెల 25న హైదరాబాద్ లో నిర్వహిస్తున్న బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ మహిళలతో కలిసి " పోస్టర్ " ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా నాగమణి పాల్గొని మాట్లాడుతూ బిజెపి మనువాద పాలనలో రోజురోజుకు మహిళలపై దాడులు, హత్యలు, అత్యాచారాలు కొనసాగుతున్నాయని అన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులకు మద్యం, అశ్లీలత వంటి సామాజిక మాధ్యమాలే కారణమని పేర్కొన్నారు. ప్రభుత్వాలు వీటిని నిరోధించడంలో విఫలమయ్యాయని ఇప్పటికైనా గట్టి చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఐద్వా పోరాటాల ఫలితంగా మహిళలకు అనేక చట్టాలు, హక్కులు లభించాయని తెలిపారు. అయినప్పటికీ నేరాలు తగ్గకపోవడం తీవ్రమైన ఆందోళనకర విషయని వ్యాఖ్యానించారు. గృహ హింస చట్టం, ఆస్తి హక్కు చట్టం, మహిళలకు రిజర్వేషన్లు ఇవన్నీ ఐద్వా ఉద్యమాల ఫలితమేనని తెలిపారు. కానీ కేంద్రంలోని బిజెపి నేటికీ 33% మహిళా రిజర్వేషన్ చట్టం అమలులో ఘోరంగా విఫలమైందని విమర్శించారు. ఇప్పటికైనా చట్టసభలలో మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. మహిళల అభ్యున్నతి కోసం భవిష్యత్ ఉద్యమాల కోసం నిర్వహిస్తున్న జాతీయ మహాసభల సందర్భంగా 25న జరగనున్న బహిరంగ సభకు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని జయప్రదం చేయాలని నాగమణి కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు బొల్లేపల్లి లీల, ఎదునూరి కళ్యాణి, నోముల జ్యోతి, ఆకుల హేమలత, యండి. నజీమా, బొల్లేపల్లి శ్రీలత, నారగోని సంజన, దేవరపల్లి లక్ష్మి , వంజరి వనజ , కొత్తపల్లి అనిత , గోగు నాగలక్ష్మి , నారగోని తులసమ్మ , కడమంచి లక్ష్మి , మానుపాటి సత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జె.పి నగర్ లో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు.. పాల్గొన్న ప్రముఖులు..



**మియాపూర్ అక్షిత ప్రతినిధి:** తెలుగు వారి ఆరాధ్య దైవం, కారణ జన్ముడు, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, పద్మశ్రీ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) 30 వ వర్ధంతి సందర్భంగా మియాపూర్ డివిజన్ పరిధిలోని జెపి నగర్ లో గల నందమూరి తారక రామారావు విగ్రహానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రావిపాటి వెంకటేశ్వరరావు , జెపి నగర్ అధ్యక్షులు మోహన్ రావు , ఈశ్వర్ , దొప్పలపూడి రవి కృష్ణ , నాయుడు, అప్పారావు, శేషగిరి రావు, మరియు మియాపూర్ సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలతో కలిసి పాల్గొన్న సీనియర్ నాయకులు ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ లయన్ డి.ఎస్.ఆర్.కె ప్రసాద్ లు కలసి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ , మియాపూర్ డివిజన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ టీమ్ సభ్యులు భాష, రవి, సురేందర్, రాంబాబు, మూర్తి, శేఖర్ నాయుడు, వెంకట్రావు, ఎం ఆర్ కె చౌదరి, దొప్పలపూడి వినోద్ చౌదరి, శ్రీను, శ్రీకాంత్, పెద్దబాబు, సుదులగుంట్ల ప్రసాద్, రాజేష్, తులసి, పవన్, బాలు, చిన్న, బొజ్జ రవికుమార్, సతీష్, సింహాచలం, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, నరేష్ (నాని), పవన్, అభిజిత్, రాము తదితరులు పాల్గొన్నారు.